క్లుప్తంగా

కలెక్టర్‌కు శుభాకాంక్షలు



మహబూబాబాద్: కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం కలెక్టర్ కె శశాంకను మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్, కౌన్సిలర్లు చిట్యాల జనార్దన్, వేణుమాదవ్, నాయకులు రవి, శంకర్ పాల్గొన్నారు.

ఎస్పీకి శుభాకాంక్షలు

మహబూబాబాద్ రూరల్: జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్‌ను మున్సిపల్ చైర్మన్ మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎస్బీఐ నెహ్రూ చౌక్ బ్రాంచ్ మేనేజర్ నిమ్మ శ్రీనివాస్, సిబ్బంది వెంకట్ ఎస్పీని కలిసి శుభాకాంక్షలు చెప్పారు.

స్థల పరిశీలన

డోర్నకల్: డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలో డంపింగ్ యార్డు ఏర్పాటుకు ప్రభుత్వ స్థలం లేకపోవడంతో అమ్మపాలెం గ్రామ సమీపంలో మహబూబాబాద్ ఆర్డీఓ కొమురయ్య ప్రభుత్వ స్థలాన్ని మంగళవారం గుర్తించారు. ఆర్డీఓ వెంట తహసీల్దార్ స్వాతిబిందు, ఆర్ఐ బానోత్ రామా, మున్సిపల్ మేనేజర్ ఉదయ్‌కుమార్, సర్వేయర్ వెంకన్న తదితరులు ఉన్నారు.

చర్య తీసుకోవాలి

మహబూబాబాద్: రోడ్డు కబ్జాచేసిన వారిపై చర్య తీసుకోవాలని సీపీఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ డిమాండ్ చేశారు. సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా పెరుగుకుమార్ మాట్లాడుతూ.. 23వ వార్డు పరిధిలో ఫాతిమా హైస్కూల్ ప్రక్కనే 45సంవత్సరాలుగా ఉన్న రోడ్డును దాని ప్రక్కనే ఉన్న పేదల స్థలాలను కబ్జా చేస్తున్నారని, వారిపై చర్య తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వెంకన్న , సాంబలక్ష్మి, రవి, ఫాతిమా, రమేష్, యాకమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ కవితకు వినతి

మహబూబాబాద్: గూడూరు మండలం షెడ్యూల్డ్ ఏరియా ఏజెన్సీ గ్రామాలైన మరిమిట్ట, గూడూరు, బ్రాహ్మణపల్లి, అయోధ్యపురం, హైకోర్టు ఉత్తర్వుల ప్రకారంగా చెరువుల లీజులు తీసుకుని చేపలు పట్టుకునే ఆర్డర్ ఇప్పించాలని గ్రామాల మత్స్యకారులు ఎంపీ కవితకు వినతిపత్రం అందజేశారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

మహబూబాబాద్ అర్బన్: మానుకోట మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మానుకోట మున్సిపల్ పరిధిలో ఈదులపూసపల్లి 1వ వార్డులో ఆయన తహసీల్దార్ నాగభవానితో కలిసి స్మశానవాటిక పనులు మంగళవారం పరిశీలించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్, వార్డు కౌన్సిలర్ లక్ష్మారెడ్డి, నాయకులు శ్రీనివాస్, వెంకన్న, వినయ్ పాల్గొన్నారు.

నేడు స్క్రీనింగ్ పరీక్ష

మహబూబాబాద్: జపాన్‌లో విదేశీ ఉద్యోగ నియామకాల కోసం నర్సింగ్ అభ్యర్థుల ఎంపిక కోసం తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీన వరంగల్‌లోని గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్, కాకతీయ మెడికల్ కాలేజీ క్యాంపస్ నందు, ఖమ్మం లోని డీపీఆర్‌సీ భవనంలో స్క్రీనింగ్ పరీక్షలు చేయడం జరుగుతుందని జిల్లా ఉపాధి అధికారి రామకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 22నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు ఉండి బీయస్సీ నర్సింగ్, జీయస్‌యం అభ్యర్థులు స్క్రీనింగ్ పరీక్షలకు హాజరు కావాలని కోరారు. పూర్తి వివరాల కోసం 91007 98204, 99088 30438 నంబర్లను సంప్రదించాలన్నారు.

చేయూత అవసరం

తొర్రూరు: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద బిడ్డలకు చేయూత అవసరమని ఎంఈఓ గుగులోతు రాము అన్నారు. స్థానికురాలు వజినెపల్లి శ్రీదేవి జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సేవా తరుణి అధ్యక్షురాలు వజినెపల్లి దీప ఆధ్వర్యంలో విద్యార్థులకు నీతి కథల పుస్తకాలు పంపిణీ చేశారు. పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం గుంటుక యాకయ్య, లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ ప్రతాపని వెంకటేశ్వర్లు, ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

మరిపెడ రూరల్: పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని మరిపెడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండలంలోని ఎల్లంపేట జెడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు అల్పాహారం కోసం రూ.2వేల విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బి.నాగరాజు, కళాశాల అధ్యాపకులు మురళీమోహన్, చంద్రబాను, తులసీదాసు, లింగంపల్లి దయానంద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే

భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయినీ సావిత్రిబాయి పూలే జయంతిని జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పలు ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయురాళ్లను సన్మానించారు. పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన చదువుల తల్లి సావిత్రి బాయి పూలే జీవితం ఆదర్శనీయం అన్నారు. స్త్రీల విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని భావించి, సమాజంలో ఉన్న ఆధిపత్య భావజాలానికి ఎదురొడ్డి అందరూ చదవాలి, అందరూ ఎదగాలని ఆనాడే కంకణం కట్టుకొని, సమాజ చైతన్యం కోసం సావిత్రిబాయిపూలే కృషి చేశారన్నారు. ఆ మహోన్నత వ్యక్తిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థుల అభివృద్ధికి, బాలికల విద్యాభివృద్ధి పట్ల ఉపాధ్యాయినీలు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని పిలుపునిచ్చారు.

– సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్: సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న పీరయ్య



మహబూబాబాద్ అర్బన్: స్వచ్ఛంద సంస్థ సేవా సభ్యురాలు సుమను సన్మానిస్తున్న నాయకులు



మహబూబాబాద్ రూరల్: అమనగల్లు పాఠశాలలో ఉపాధ్యాయురాళ్లకు సన్మానం..



డోర్నకల్: జెడ్పీహెచ్‌ఎస్‌లో సావిత్రిబాయి జయంతి వేడుకలు



నెల్లికుదురు: ఉపాధ్యాయురాళ్లను సన్మానిస్తున్న పీఆర్‌టీయూ బాధ్యులు



దంతాలపల్లి: నివాళులర్పిస్తున్న బీఎస్పీ నాయకులు



తొర్రూరు: నివాళులర్పిస్తున్న ప్రజాసంఘాల నాయకులు



మహబూబాబాద్ అర్బన్: ప్రభుత్వ మెడికల్ ఆఫీసర్లను సన్మానిస్తున్న కాళోజీ వాకర్స్ సభ్యులు



కురవి: నేరడలో మహిళా టీచర్లను సన్మానించిన ఎస్సీ, ఎస్టీ సంఘం నాయకులు



మరిపెడలో..



బయ్యారం: నివాళులర్పిస్తున్న నాయకులు



మరిపెడ రూరల్: సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



కేసముద్రం: నివాళులర్పిస్తున్న ఏఐఎస్‌ఎఫ్ నాయకులు



గూడూరు: బ్రాహ్మణపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ..



పెద్దవంగర: జెడ్పీ పాఠశాలలో ఉపాధ్యాయురాళ్లను సన్మానం..



గార్లలో: నివాళులర్పిస్తున్న సర్పంచ్ బన్సీలాల్



మహబూబాబాద్ రూరల్: ఉపాధ్యాయురాళ్లను సునీత, సరితను సన్మానిస్తున్న నాయకులు

రైతుల సంక్షేమమే సీఎం ధ్యేయం



చైర్మన్‌ను సన్మానిస్తున్న రవీందర్‌రావు

కేసముద్రం: రైతుల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్, అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. కేసముద్రం మార్కెట్ చైర్మన్‌గా మర్రి నారాయణరావు పదవీకాలం ముగిసిన సందర్భంగా, మంగళవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ మాట్లాడారు. మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణరావు తన పదవీకాలంలో నిస్వార్థంగా పనిచేసి, మార్కెట్ ఆదాయాన్ని ఏడాదికి రూ.6కోట్లకు పెంచడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో స్పెషల్ గ్రేడ్ సెక్రటరీ అమరలింగేశ్వర్‌రావు, సర్పంచ్ శ్రీనివాస్, సెక్రటరీ రాజా, సూపర్‌వైజర్ రాజేందర్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, దుర్గేష్ పాల్గొన్నారు.

కష్టపడి చదివితే మంచి భవిష్యత్



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అశోక్

గార్ల: మంచి ఆలోచనలతో మంచి ఆశయం కలుగుతుందని, మంచి ఆచరణతో మంచి ఆశయం ఫలిస్తుందని జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. మంగళవారం గార్ల కస్తూర్బాగాంధీ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన 'ప్రేరణ' సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువు అనే నిచ్చెనతో ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చని, కాని సినిమాలు, సెల్‌ఫోన్లు, టీవీ సీరియల్స్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. కష్టపడి చదివితే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి వెంగంటి శుభ, స్పెషల్ ఆఫీసర్ ఉషారాణి, ఏఎస్సై రవీందర్, మంగీలాల్, శ్వేత, ఉపాధ్యాయులు పార్వతి, స్వప్న, అపర్ణ, హైమావతి, విజయ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు పురస్కారం అందజేత



నగదు అందజేస్తున్న వెంకట్‌రెడ్డి

మహబూబాబాద్ రూరల్: సీసీఎంబీ నిర్వహించే రాష్ట్ర స్థాయి యంగ్ ఇన్నోవేటర్ ప్రోగ్రాంకు ఎంపికైన కంబాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఈ.సాయిలేఖ్యను మహబూబాబాద్ లయన్స్ క్లబ్ జనరల్ సెక్రటరీ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కోశాధికారి, రిటైర్డ్ తహసీల్దారు మాధవపెద్ది వెంకటరెడ్డి అభినందించి రూ.3వేల నగదు పురస్కారాన్ని అందించారు. అదేవిధంగా సీసీఎంబీ పోటీ పరీక్షలో పాల్గొన్న మరో విద్యార్థి డి.ప్రశాంత్‌ను కూడా అభినందించి వెయ్యి రూపాయల ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు, గైడ్ టీచర్ గురునాథరావు, ఉపాధ్యాయులు విష్ణువర్ధన్, వెంకట్ రాంనర్సయ్య, నరేషకుమార్ పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌కు గుర్తింపు తేవాలి



లైబ్రరీని ప్రారంభిస్తున్న ఎంఈఓ

డోర్నకల్: విద్యార్థులు కష్టపడి చదివి మోడల్ స్కూల్‌కు గుర్తింపు తేవాలని ఎంఈఓ పూల్‌చంద్ కోరారు. మండలంలోని చిలుకోడు శివారు మోడల్ స్కూల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బ్రైడ్ లైబ్రరీని మంగళవారం ఎంఈఓ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ సంవత్సరం మోడల్ స్కూల్ విద్యార్థులు 10వ తరగతితో పాటు ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించడం హర్షణీయమన్నారు. మోడల్ స్కూల్‌లో బ్రైడ్ లైబ్రరీని ఏర్పాటు చేసేందుకు ఆర్థికంగా సహకరించిన బేసిక్ రీసెర్చ్ ఎడ్యుకేషన్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీకి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణభాను, వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి, అధ్యాపకులు భాస్కర్‌రావు, గ్లోరీ, జి.నర్సిరెడ్డి, కుసుమకుమారి, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

వెదజల్లే పద్ధతిలో అధిక దిగుబడులు

గార్ల: వరిలో వెదజల్లుట పద్ధతిలో వరి విత్తనాన్ని సాగు చేయడం వలన పెట్టుబడి తగ్గడంతోపాటు పంటలో అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి కె.రామారావు సూచించారు. మండలంలోని పెద్దకిష్టాపురంలో వెదజల్లుట పద్ధతిలో రైతు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ సాగు చేసిన వరిపొలంలో మంగళవారం ఆయన క్షేత్ర ప్రదర్శన చేసి రైతు అవగాహన కల్పించారు. ఈ పద్ధతిలో వరిపంట సాగు చేయడం వలన నాటు కూలీల అవసరం లేకుండా నాటుకు అయ్యే ఖర్చు ఎకరాకు రూ.5వేలు ఆదా అవడమే కాకుండా నాణ్యమైన పంట దిగుబడితో పాటు, పంటను చీడపీడల నుంచి రక్షించుకోవచ్చని పేర్కొన్నారు. ఆయన వెంట ఏఈఓ రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.

ఐక్యంగా ఉద్యమిద్దాం..

కొత్తగూడ: ఆదివాసీల హక్కుల సాధన కోస ఐక్యంగా ఉద్యమించాలని ఆదివాసీ సంఘాల నాయకులు మంగళవారం మండలకేంద్రంలో జరిగిన సమన్వయ సమావేశంలో ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపెందర్, సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి మాట్లాడారు. ఆదివాసీల హక్కుల రక్షణ కోసం ఈనెల 29న తలపెట్టిన సింహగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో భిక్షం, యాదగిరి, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే అవార్డు ప్రదానం



మరిపెడ రూరల్: అవార్డు అందుకుంటున్న రజిత

మరిపెడ రూరల్: మరిపెడ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయురాలు శివరలింగారి రజితకు సావిత్రిబాయి పూలే రాష్ట్ర ఉత్తమ అవార్డు దక్కింది. హైదరాబాద్‌లో మంగళవారం రవీంద్రభారతిలో బీసీ కమిషన్ రాష్ట్ర చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ చేతుల మీదుగా ప్రదానం చేశారు.

గార్ల: జిల్లా దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్, వేంకటేశ్వరస్వామి ఆలయం ఇన్‌చార్జ్‌గా విధులు నిర్వర్తిస్తూ ఉత్తమ సేవలందిస్తున్న నందనం కవితకు హైదరాబాద్ రవీంద్రభారతిలో సావిత్రిబాయి పూలే జాతీయ అవార్డు అందజేశారు.

సంక్షిప్త సమాచారం

నోటీసులు జారీ

దంతాలపల్లి: మండలకేంద్రంలో సూర్యాపేట ప్రధాన రహదారిపై పక్కన ప్లాట్‌ఫాంలపై నిర్మించిన బడ్డి దుకాణాలు పెట్టడంతో రహదారిపై ట్రాఫిక్ సమస్యలు ఏర్పాడుతున్నాయని, వాటిని తొలగించాలని షాపు యజమానులకు మంగళవారం నోటీసులు జారీ చేసినట్లు ఎంపీఓ అప్సర్ పాషా తెలిపారు.

లైబ్రరీ సభ్యత్వ నమోదు కార్డుల పంపిణీ

కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్‌లో పలువురు విద్యార్థులకు మంగళవారం లైబ్రరీ సభ్యత్వ నమోదు కార్డులను హెచ్‌ఎం రాజేందర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో లైబ్రరీ ఇన్‌చార్జ్ లింగాల శ్రీకాంత్, పీఈటీ కొమ్ము రాజేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామస్తుల హర్షం

మహబూబాబాద్ అర్బన్: ఎన్ఎల్‌సీ ఇండియా నైవేలీ లిగ్నైట్ తాత్కాలిక చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ)గా తెలంగాణ రాష్ట్రం నుంచి, మానుకోట మున్సిపలిటీ పరిధి జమాండ్లపల్లికి చెందిన కలసాని మోహన్‌రెడ్డి నియమితులయ్యారు. మోహన్ రెడ్డి కీలక పదవీ రావడంపై జమాండ్లపల్లి వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మిర్చి రైతులను ఆదుకోవాలి

కురవి: మిర్చి పంటలు సాగు చేస్తూ నష్టపోయిన రైతులను ఆదుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకుడు మాలోత్ కిషన్‌నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని బలపాల శివారు లింగ్యాతండా జీపీ పరిధితోపాటు వివిధ గ్రామాల్లో మిర్చి పంట సాగు చేస్తున్న రైతుల పంట క్షేత్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో రైతులు రాంజీ, ద్వాలీ, దేవిలాల్, బాలాజీ, పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

దంతాలపల్లి: మండలం నిదానపూరం గ్రామంలో మంగళవారం సర్పంచ్ పెండ్యాల నరేష్ లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.

టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

పెద్దవంగర: మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల (ఎమ్మార్సీ)లో టీపీటీఎఫ్ 2023 క్యాలెండర్, డైరీలను నోడల్ హెచ్‌ఎం అల్లందాసు భిక్షపతి, సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు చిక్కాల సతీష్, ధరావత్ దేవేందర్ నాయకులతో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రాజలింగం, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

మరిపెడ: మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి గుగులోతు రవికుమార్ బాధ్యతలు స్వీకరించడంతో మంగళవారం వైద్యసిబ్బంది ఆయనను సన్మానించారు.

ఇంటర్‌నెట్ కనెక్షన్ కోసం గుంతలు

కురవి: మండలంలోని బలపాల శివారు లింగ్యా తండా గ్రామంలో సర్పంచ్ గుగులోత్ రాంలాల్ నాయక్ ఆధ్వర్యంలో టి.ఫైబర్, టిఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్ ద్వారా గ్రామపంచాయతీ, ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా ఇంటర్‌నెట్ కనెక్షన్ కోసం గుంతలను మంగళవారం తీయించారు

నూతన కమిటీల ఎన్నిక

బయ్యారం: మండల ఫాస్టర్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక మంగళవారం బయ్యారంలోని బ్రదర్ అసెంబ్లీ ప్రార్థనా మందిరంలో జరిగింది. గౌరవ అధ్యక్షుడిగా దేవదాసు, అధ్యక్షుడిగా దేవరకొండ తిమోతి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాయల సురేష్, ఉపాధ్యక్షులు పాండు, ప్రధాన కార్యదర్శి ఆనంద్, కోశాధికారిగా రవిబాబుతోపాటు పలువురు సభ్యులతో కమిటీని ఎన్నుకున్నారు.

మహబూబాబాద్ రూరల్: జిల్లా ఆల్ మైటీ క్రైస్ట్ సర్వెంట్స్ ఫెలోషిప్ నూతన కమిటీని జీవీ ఇశ్రాయేలు అధ్యక్షతన మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఏ.జాన్ ప్రభాకర్, ఉపాధ్యక్షుడిగా చుక్క విక్టర్ పాల్, ప్రధాన కార్యదర్శిగా వై.ఆంద్రేయ్య, సహాయ కార్యదర్శిగా పీ.ఇశ్రాయేలు, కోశాధికారిగా ఆనందరావు, జిల్లా ముఖ్య సలహాదారులుగా ఇశ్రాయేలు, డేవిడ్ రాజు, డివిజన్ నాయకులుగా మేజ్కేయే ఎన్నికయ్యారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

మరిపెడ రూరల్: మరిపెడ మండలం బీచ్‌రాజీపల్లి గ్రామ శివారు కొండపైగల శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ద్వితీయ వార్శికోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈసందర్భంగా అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్-మంజుల దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమానికి బీఆర్‌ఎస్ నాయకుడు అచ్చుత్‌రావు, శాస్త్రి, సర్పంచ్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నివాళి..

మహబూబాబాద్: మాసబత్తిని వెంకటమల్లు సేవలు మరువలేనివని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి కొనియాడారు. జిల్లా కేంద్రంలోని మూడు కోట్ల సెంటర్‌లో వెంకటమల్లు వర్ధంతి సందర్భంగా ఆయన స్థూపం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో పెరుగు కుమార్, పాండురంగాచారి, వెంకన్న, సాంబలక్ష్మి, రవి తదితరులు పాల్గొన్నారు.

క్షుద్రపూజల కలకలం



డోర్నకల్: పాత డోర్నకల్‌లోని నిర్మానుష్య ప్రదేశంలో మంగళవారం క్షుద్రపూజలు కలకలం రేపాయి. పాతడోర్నకల్ ప్రాంతంలో సాంబమూర్తి ఇంటి వెనుక ప్రాంతంలో ముగ్గుల మధ్య పుర్రె, నిమ్మకాయలను గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. కానిస్టేబుల్ వెంకటనారాయణ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ ప్రాంతంలో కొంతకాలంగా భూవివాదాలు జరుగుతుండటంతో ఉద్దేశపూర్వకంగా ఇక్కడ పుర్రెను పెట్టి తమను భయభ్రాంతులకు గురు చేసే ప్రయత్నాలు చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.

ఎంపీ పరామర్శ

కురవి: మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో మంగళవారం బాధిత కుటుంబాలను ఎంపీ మాలోత్ కవిత పరామర్శించారు. కురవి సొసైటీ డైరెక్టర్ బొడ్డుపల్లి భిక్షం మృతి చెందగా ఎంపీ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే గ్రామంలో వార్డు సభ్యుడు సోమనబోయిన లక్ష్మణ్ తండ్రి అనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించారు. ఆమె వెంట సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు పిచ్చిరెడ్డి, రవినాయక్, వెంకటరెడ్డి, రాజునాయక్, తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవకు పాటుపడాలి



దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎస్సై

కేసముద్రం: ప్రతి ఒక్కరూ తమవంతుగా సమాజసేవకు పాటుపడాలని ఎస్సై రమేష్‌బాబు అన్నారు. మంగళవారం మండలంలోని పెను గొండ గ్రామశివారు కట్టుగుడెంలో లయన్స్‌క్లబ్ మాజీ అధ్యక్షుడు బోగోజు నాగేశ్వరాచారి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం 30మంది ఆదివాసీ కుటుంబాలకు, పీఎస్ విద్యార్థులకు దుప్పట్లు, పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం షమీమ్, క్లబ్ కార్యదర్శి సత్యనారాయణ, రమేష్, శ్రీరాములు, చంద్రశేఖర్, చిర్రయాకాంతంగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఇరువర్గాలపై కేసు నమోదు

మహబూబాబాద్ రూరల్: అయ్యప్పస్వామిపై ఇటీవల ఓ వ్యక్తి చేసిన వ్యాఖ్యలను సమర్థిస్తూ జిల్లా కేంద్రానికి చెందిన ఓ విద్యార్థి సంఘ నాయకుడు సోషల్ మీడియాలో పోస్టులు చేశాడు. దీంతో అవి కాస్తా వైరల్ గా మారి చక్కర్లు కొట్టడంతో కొంతమంది అయ్యప్పస్వామి మాలధారులు మంగళవారం రాత్రి పోస్టులు పెట్టిన విద్యార్థి సంఘ నాయకుడికి ఫోన్ చేసి వివాదం సద్దుమణిగిందిగా మళ్లీ ఎందుకు పోస్టులు పెట్టి రెచ్చగొడుతున్నావంటూ మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని ఓ ప్రాంతంలో స్వాములకు, విద్యార్థి సంఘ నాయకుడికి మధ్య వాగ్వివాదం జరుగుతుండగా అతడు పెట్టిన పోస్టులను తొలగిస్తానని చెప్పాడు. అంతలోనే విద్యార్థి సంఘ నాయకుడికి సంబంధించిన కొందరు మద్దతుదారులు అక్కడకు చేరుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య మాటల యుద్ధం చోటు చేసుకుంది. పోలీసులు గొడవ జరుగుతున్న స్థలానికి వెళ్లి ఇరువురిని పోలీసుస్టేషన్‌కు తరలించారు. మహబూబాబాద్ టౌన్ సీఐ వై.సతీష్ మాట్లాడుతూ.. ఇరువురిపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని చెప్పారు.